

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 14 | జూన్ | 2025 | పేజీలు : 20


## పీఎం శ్రీ పథకంతో

# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

భూపాలపల్లి జిల్లాలో 8 పాఠశాలల ఎంపిక

ప్రతి విద్యా సంవత్సరంలో 9లక్షల 90 వేల నిధుల కేటాయింపు

మారుతున్న పాఠశాలల రూపురేఖలు

విద్యార్థులకు 15 విభాగాల్లో మెరుగైన సౌకర్యాలు

కార్పొరేట్ కు దీటుగా పాఠశాలల నిర్వహణ

సాంకేతిక, వైజ్ఞానిక రంగాలకు అధిక నిధుల కేటాయింపు

ఒక్కో విద్యార్థి పై రూ. 500 లు ఖర్చు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 13 మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం శ్రీ పథకం సత్ఫలితాలని స్తుంది. ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాఠశాలలకు మహర్దశ పట్టింది. భూపాలపల్లి జిల్లాలో మొత్తం ఎనిమిది పాఠశాలలను ఈ పథకానికి ఎంపిక చేశారు మిగతా 2లో..



# ఘనంగా బడి బాట

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేసిన మంత్రి సీతక్క




కొత్తగూడ జూన్ 13 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలంలోని ఎం పి యు పి ఎస్ కొత్తగూడ పాఠశాలలో శుక్రవారం రోజున బడి బాట' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరిగింది. విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి బలమైన పునాది వేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించి, వారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 'పిల్లల మిగతా 2లో..

---

## బాలికా సంరక్షణ పథకం నిధులు పొందేదెలా


## లబ్ధిదారుల్లో నెలకొన్న సందేహం

నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

తమకు ఎలాంటి సమాచారం లేదంటూ తప్పించుకుంటున్న అధికారులు

మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ల పైనే ఆశలు పెట్టుకున్న లబ్ధిదారులు

3 లో






3 లో

# అసంపూర్తిగా భాగిర్తిపేట

# ఆరోగ్య ఉప కేంద్ర భవనం

ప్రస్తుతం అద్దె భవనంలో అరకొర వసతులతో వైద్య సేవలు

అద్దె భవనంలో స్థలం కొరత వల్ల వైద్య సేవలందించేందుకు గ్రామ పంచాయతీ భవనమే దిక్కు

మందు బాబులకు అడ్డాగా మారిన నిర్మాణ దశలోని భవనం

గ్రామ ప్రజలు మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి వెళ్ళాల్సిన పరిస్థితి

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు... వినియోగంలోకి తీసుకురావాలని ప్రజల విజ్ఞప్తి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



2 లో

## బల్దియా కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పేయి

కమీషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ విభాగాల శాఖ అధికారులు, సిబ్బంది



2 లో

# పీఎం శ్రీ పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



మొదటి పేజీ తరువాయి..

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించేలా పక్కా ప్రణాళికలు తయారు చేశారు. గతంలో అరకొర నిధులు కేటాయించడంతో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం అమలు చేయడంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కొనసాగుతుంది.

## జిల్లాలో 8 పాఠశాలల ఎంపిక

జిల్లాలోని గణపురం మండలంలోని మోడల్ పాఠశాల, చెల్పూర్ జడ్.పి.హెచ్.ఎస్, టేకుమట్ల, కాళేశ్వరం, గొల్ల బుద్ధారం, మల్హర్ మోడల్ పాఠశాల, చిట్యాల మండలంలోని సోషల్ వెల్ఫేర్ వెలుగు పాఠశాల పిఎస్ యామన్ పల్లిలు పిఎం శ్రీ పథకానికి ఎంపికయ్యాయి.ప్రతి విద్యా సంవత్సరానికి రూ 9 లక్షల 90 వేల నిధుల కేటాయింపు జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఎనిమిది పాఠశాలలకు విద్యార్థుల సౌకర్యార్థం వివిధ వసతుల కోసం పీఎం శ్రీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 9 లక్షల 90 వేల నిధులను కేటాయిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు వినియోగిస్తున్నారు.

## మొత్తం 15 విభాగాలకు నిధుల కేటాయింపు

కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకంలో భాగంగా కేటాయించిన నిధులను 15 విభాగాలుగా విభజించి నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా ప్రణాళికలు రూపొందించింది ఇందులో పాఠశాలల వార్షిక నిర్వ హణ సానిటేషన్ స్టేషనరీ పాఠశాల అంతర్గత అవసరాలు, 6వ తరగతి నుండి ఇంటర్ వరకు  వైజ్ఞానిక చారిత్రక ప్రాంతాల సందర్శన కోసం ఒక్కో విద్యార్థికి రూ. 500 కేటాయించారు. అదేవిధంగా వ్యవసా య ఆధారిత రంగాల క్షేత్రస్థాయి పరిశీలన కోసం విద్యార్థుల కోసం మరొక 500 కేటాయించారు. ఇదే పథకంలో పాఠశాల పచ్చదనం స్వచ్ఛభారత్ స్వచ్ఛ పక్వాడ పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బాలికల సంరక్షణ కోసం ప్రత్యేక విభాగం, మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరిచేలా విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలు, ఆర్థిక పరమైన అంశాలపై ఆర్థిక విద్య అనే అంశంపై బ్యాంకుల సందర్శన, కూర గాయలు ఔషధ మొక్కల సాగు వర్మి కంపోస్టు తయారీ, గణితం సైన్సు పరికరాల ఏర్పాటు క్రీడల నిర్వహణ విద్యార్థులందరికీ క్రీడా సామాగ్రి ఏర్పాటు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహణ, తల్లిదండ్రులతో ప్రతినెల పాఠశాల ఉపాధ్యాయ బృందం సమావేశాలు నిర్వహించడం విద్యార్థులకు సమాచారం తెలిపేందుకు వార్త పత్రికలు సమకూరుస్తున్నారు. దీంతో ఈ పథకానికి ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.




## నిధులు సక్రమంగా ఉపయోగిస్తే అద్భుత ఫలితాలు

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు  నమ్మకం పోతున్న క్రమంలో పీఎం శ్రీ పథకం విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వాసాన్ని పెంచింది. నిరుపేద కుటుంబాలు కూడా తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్న తరుణంలో పిఎం శ్రీ పథకంలో అన్ని వసతులు కల్పిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేస్తూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



హనుమకొండ  సూర్య ప్రతినిధి, జూన్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా బడి బాట

మొదటి పేజీ తరువాయి..

భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి 'బడి బాట'లో భాగస్వాముల వ్వాలి' అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, బాలల భవిష్యత్తుకు అవి ఎంతగానో తోడ్పడతాయని ఆమె స్పష్టం చేశారు.అదేవిధంగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచినటువంటి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారిని  అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు





మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, 'ప్రతి పాఠశాల నూతన విద్యా రంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు బలమైన పునాది వేయాలి' అని ఉద్ఘాటించారు. అధికారులు సమష్టిగా, సమన్వయంతో పనిచేసి విద్యా నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు.ఈకార్యక్రమంలో  అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి,ఆర్డీవో కృష్ణవేణి, ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మి నారాయణ,రమాదేవి, ఎం పి యు పి ఎస్  కొత్తగూడ పాఠశాల,ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయ బృందం, ఎం ఆర్ సి  సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మల్లారం పాఠశాలలో యూనిఫామ్స్ పంపిణి

మల్హర్, జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం ఎంపిపిఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ ను సిసి రవికుమార్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ డ్రెస్సులు అందిస్తున్నది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలలో ముందు ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు, ఎస్ ఎచ్ జి సభ్యులు, నిర్మల, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)మండలకేంద్రంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల పరశురాములు కొద్దిరోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి నివాసంకి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదం గల కారణాలను, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,జయపాల్ రెడ్డి,పసుల రాజేందర్,గుర్రం రఘు,శిరీసే శ్రీకాంత్,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మంత్రి పదవిని గిరిజనులకే ఇవ్వాలి

### బిజెపి ఎస్టీ మోర్చా డిమాండ్



ములుగు రూరల్, జూన్ 13( మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో గిరిజనులకు న్యాయం జరగడం లేదని, గిరిజన సంక్షేమ శాఖను గిరిజనులకే అప్పగించాలని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ డిమాండ్ చేశారు. సుమారు 70 లక్షల గిరిజనుల జనాభా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్కరినే మంత్రిగా నియమించడం దయనీయమని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, గిరిజనేతర వ్యక్తిని గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా నియమించడం ద్వారా గిరిజనుల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేసిందన్నారు. 'ప్రతి కులానికి చెందిన సంక్షేమ శాఖను ఆ కులానికి చెందిన మంత్రులకే అప్పగిస్తూ అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, గిరిజనుల విషయంలో మాత్రం వివక్ష చూపుతోందనీ, సహజంగా, తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి 'నా జాతి' అనే భావన కలిగి ఉంటుందీ, అది రెట్టించిన ఉత్సాహంతో పనిచేసే ప్రేరణగా మారుతుంది,' అని సురేందర్ అన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖను గిరిజనులకు చెందిన ఎమ్మెల్యేకు అప్పగించకపోతే, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గిరిజన ఎమ్మెల్యేకే మంత్రిపదవి కేటాయించాలని డిమాండ్ చేశారు.

# బాలికా సంరక్షణ పథకం నిధులు పొందేదెలా

**లబ్ధిదారుల్లో నెలకొన్న సందేహం**

**నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు**

**తమకు ఎలాంటి సమాచారం లేదంటూ తప్పించుకుంటున్న అధికారులు**

**మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ల పైనే ఆశలు పెట్టుకున్న లబ్ధిదారులు**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 13 (మేజర్ న్యూస్): గత20 సంవత్సరాల క్రితం అప్పుడున్న ప్రభుత్వం బాలికా సంరక్షణ పథకం కింద ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసేందుకు జనశ్రీ బీమా యోజన ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టింది. గర్భస్థ ఆడ శిశువుల మరణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్న క్రమంలో వాటిని అరికట్టేందుకు కఠినమైన చట్టాలు చేయడంతో పాటు, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందించేందుకు అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆడపిల్ల వివాహాలకు, ఉన్నత చదువులకు లబ్ధి చేకూరిలా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) సహకారంతో ఈ పథకాన్ని రూపొందించింది. ఈ పథకంలో భాగంగా ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రుల పేరు మీద డిపాజిట్ బాండ్లను ప్రాజెక్టు డైరెక్టర్ పేరుతో 2005 సంవత్సరంలో లబ్ధిదారులకు అందజేశారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ములుగు, ఏటూరు నాగారం, తాడువాయి, వాజేడు వెంకటాపురం నాలుగు ప్రాజెక్టు పరిధిలో ఈ పథకం కింద సుమారు 3000 మంది వరకు లబ్ధిదారులు ఉన్నట్టు సమాచారం. ఒక్క ఆడపిల్ల పుట్టిన, ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన ఈ పథకం కింద లబ్ధి చేకూరిలా అప్పటి ప్రభుత్వం విధివిధానాల రూపొందించింది. ఇందులో భాగంగా లబ్ధిదారు నుండి కావలసిన హామీ పత్రాలను పూర్తిగా అందుకొని తదనంతరం విచారణ పూర్తి చేసి లబ్ధిదారులకు జన శ్రీ బీమా యోజన ఇన్సూరెన్స్ పథకం కింద లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. అయితే ఈ పథకం పూర్తయి సుమారు ఆరు నెలలు కావస్తులంతో లబ్ధిదారులంతా సిడిపిఓ కార్యాలయం చుట్టూ, అంగన్వాడీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఈ పథకంపై ప్రస్తుత అధికారులకు అవగాహన లేకపోవడం వల్ల లబ్ధిదారులకు శాపంగా మారింది. జిల్లా స్థాయిలో అధికారుల సైతం లబ్ధిదారులకు ఎలాంటి సమాచారం



అందివ్వకపోవడంతో లబ్ధిదారులు అయోమయంలో పడాల్సిన దుస్థితి నెలకొంది. కాగా లబ్ధిదారులంతా అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిధులు అందజేయాలని ఇందుకోసం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పైనే ఆశలు పెట్టుకున్నారు. ఇదే విషయంపై ఇన్చార్జి సిడిపిఓ అధికారి విజయను వివరణ కోరగా లబ్ధిదారులు తమ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, కానీ తమకు ఎలాంటి సమాచారం లేకపోవడంతో వారికి పూర్తిస్థాయిలో హామీ ఇవ్వలేకపోతున్నామని తెలిపారు. ఉన్నతాధికారులకు విషయం తెలిపామని వారి సలహా, ఆదేశాల మేరకు తమ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఇదే విషయంపై డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తులారవిని వివరణ కోరెందుకు సూర్య ప్రతినిధి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



**చెవుల రవీందర్**

**బాధిత లబ్ధిదారులు**

తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని 2005లో అప్పటి ప్రభుత్వ అధికారులు బాలికా సంరక్షణ పథకం కింద బాండ్ అందజేశారని వీటి జిరాక్సు, బ్యాంకు, ఆధార్ జిరాక్స్ సైతం తాడ్వాయి కార్యాలయంలో అందజేసి నెలలు గడుస్తున్న తమకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని తమకు నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య**

స్టేషన్ ఘనపూర్, జూన్13,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి సహకరంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో బాగంగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో లబ్దిదారురాలు భాస్కుల కర్ణ ఇందిరమ్మ ఇల్లుకు శుక్రవారం భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కృషి వల్లే నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అన్నారు.పేదోని సొంతింటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి,అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఈసందర్భంగా సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, ఐలపాక శ్రీనివాస్,మాజీ వార్డ్ సభ్యులు బి.విక్రమ్ బి.నాగరాజ్ ,బి. కుమార్ ,బి.బిక్షపతి, యాకాంత, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా భాగిర్తిపేట ఆరోగ్య ఉప కేంద్ర భవనం



రేగొండ, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండలంలోని భాగీర్తిపేట గ్రామంలో మూడు గ్రామాలను (భాగిర్తిపేట, దుంపిల్లపల్లి, గూడెపల్లి) కలుపుకొని నిర్మాణం తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఒక్కో క్లస్టర్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలకు గత ప్రభుత్వం పల్లె దవాఖానాల పేరిట శ్రీకారం చుట్టింది. ఇందుకొరకు భాగిర్తిపేట,దుంపిల్లపల్లి, గూడెపల్లి మూడు గ్రామాల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో భాగిర్తిపేటలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం(పల్లె దవాఖాన) నిర్మాణం చేపట్టారు. ఈ ఉప కేంద్రానికి వైద్యులు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు ఇలా కావాల్సిన సిబ్బందిని నియమించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మాతా శిశు సంరక్షణ, వయో వృద్ధుల ఆరోగ్యం, వైద్య శిబిరాల ద్వారా వివిధ రకాల వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. కాగా అధికారులు పట్టించుకోకనో, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనో, నిధుల కొరత కారణంగానో భవన నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందని ద్రాక్ష మాదిరిగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రస్తుత ఆరోగ్య ఉప కేంద్ర భవనం చిన్నదిగా ఉండి అరకొర వసతులతో వైద్య సేవలు కొనసాగిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత భవనం లో స్థలం కొరత వల్ల చికిత్స కొరకు వచ్చే ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ భవనమే దిక్కుగా మారిన వైనం గ్రామంలో చోటు చేసుకుంది. కాగా నిర్మాణ దశలోని ప్రస్తుత భవనం ఎవరూ పట్టించుకోకపోవటంతో మందు బాబులకు అడ్డాగా మారి మద్యం సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ తో అస్తవ్యస్తంగా తయారైంది. రోగులకు మెరుగైన వైద్య సేవలు కావాలంటే జిల్లా కేంద్రం లోని ఆస్పత్రికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెస్తే మూడు గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



సూర్య





## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: హను మకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ శ్రీ భద్రకాళి అమ్మవారిని శుక్రవారం దర్శించు కున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూ జలు చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఆలయ ప్రధానా ర్చకులు భద్రకాళి శేషు, వేద పండి తులు ఆశీర్వచనాలను అందించారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# నివారణ చర్యలు చేపట్టాలి




### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై పీపీటీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేసి, నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వాటర్ లాగిన్ పాయింట్ల ఆయిల్ బాల్, గంబుషియా చేపలు వేయాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వృద్ధుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్టులు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్య దేవి , జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిల్లా మలేరియా అధికారి రజిని, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో ఉపాధ్యాయులు పట్టు సాధించాలి

### నాణ్యమైన విద్య పై ఉపాధ్యాయుల దృష్టి పెట్టాలి

### ఉపాధ్యాయుల బోధన పటిమ విద్యార్థులను ఆకర్షింప చేసే విధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేసిన కలెక్టర్



రఘునాథ పల్లి, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: విద్యాబోధనలో ఉపాధ్యాయులు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్




గ్రామం లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తో కలిసి సందర్శించారు.పాఠశాలలోని గదులపై బొమ్మల చిత్రీకరణను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు చేపడుతున్న బోధన పరిశీలించారు. వాటికి సరైన సమాధానాలు ఇవ్వడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వివరిస్తూ గతంలో 48 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం 98 విద్యార్థులు ఉన్నారని



మరింత శాతం నమోదుకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా లభిస్తున్నదని వివరించారు. అనంతరం బడిబాట కోసం కృషి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలెక్టర్ కొనియాడారు. ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్ని సౌకర్యాలతో విద్యను అందిస్తుందన్నారు. పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని, మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా నిర్మిస్తామన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టేందుకు అంచనాలు రూపొందించి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి బోజన్న, మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఇతర విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీ

### జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలి: మంత్రి దనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 13 (మేజర్ న్యూస్): జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో యుఎస్టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25తెప్పలు, చేపలు పట్టే వలలు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు.జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీలో కలవడం గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృధ్ధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







# ఈవీఎం గోదాం పరిశీలన

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. ఈవీఎం వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి భాస్కర్, బి ఆర్ఎస్ పార్టీ నుండి రవి, బి జె పి పార్టీ నుండి విజయ భాస్కర్, సిపిఎం పార్టీ నుండి జోగు ప్రకాష్ , ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాలలో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గిరిజనులకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించుటకు జూన్ 15 నుండి 30 వరకు గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టరేట్ లో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ డి.ఏ.జే.జి .యూ.ఏ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న 15 మండలాలైన నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట, గోవిందాపురం గ్రామాలు, రాయపర్తి మండలంలోని పోతిరెడ్డిపల్లి, జగన్నాధపల్లి గ్రామాలు , గీసుగొండ లోని నందనాయక్ తండా, నర్సంపేటలోని రాజుపేట్, ఖానాపూర్ లో డబీర్ పెట్, మంగలవారి పేట, చెన్నారావుపేటలోని అమినాబాద్, ఎల్లారిగూడెం, నెక్కొండ మండలంలోని పత్తిపాక, గొట్లకొండ, బొల్లికొండ, పర్వతగిరి మండలంలోని నారాయణపూర్, రావూరు గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 15 నుండి జూన్ 30వ తేదీ వరకు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని ' లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తెరవాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని, జాబ్ కార్డులు లేని అర్హులకు కార్డు లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సౌజన్య , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడి ని అరికట్టాలి

**జిల్లా కలెక్టర్, డీఈవో ఎంవోలు చొరవ తీసుకోవాలి**

**ప్రైవేట్- పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**విద్యార్థిని నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్**

తొర్రూర్ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య): విద్యా సంవత్సరం ప్రారంభమైన క్రమంలో మహబూబాద్ జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడినీ అ రికట్టాలనీ విద్యార్థి నిరుద్యోగ జే ఏ సి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలోని మాట్లాడుతూ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల నుండి ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని అన్నారు పాఠ్యపుస్తకాలు టై బెల్టులు యూనిఫాంలో పేరుతో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతూన్నారని అలాంటి పాఠశాలలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ పాఠశాలల తనకి చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆయా పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న శ్రీనివాస్ నరేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బల్దియా కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పేయి

**కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన**

**వివిధ విభాగాల శాఖ అధికారులు, సిబ్బంది**



వరంగల్ టౌన్, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా నూతన కమిషనర్ గా చాహత్ బాజ్ పయ్ శుక్రవారం బల్దియా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం,భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య , చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసు కున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్,పి ఆర్ ఓ ఆయుబ్ అలీ , డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈ ఈ లు డి ఈ లు, ఆర్ ఓ లు ఆర్ ఐ లు ఉన్నారు.

# యోగతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం

**ప్రతి ఒక్కరు యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతిని ధి జూన్ 13 (మేజర్ న్యూస్): ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయడం వల్ల మెరుగైన సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొంద వచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకుల చే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలు, అధికారులు తమ తమ వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్స



వంనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్టక్టర్ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు పాల్గొన్నారు.







# పరకాల డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన దోస్త్ మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ

**పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్**

**డాక్టర్ బి. సంతోష్ కుమార్**

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: పరకాల డిగ్రి కళాశాలలో దోస్త్ మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభమైందని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బేతి సంతోష్ కుమార్ తెలిపారు. రెండవ విడతలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైన సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రం లో పరిష్కారం పొందాలని పేర్కొన్నారు.సహాయక కేంద్రం లో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ మూడవ విడత ఈ నెల 19వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 30 వ తేది నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో దోస్త్ కో ఆర్డినేటర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లయ్య, డాక్టర్ విజయపాల్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**మాజీ సర్పంచ్ ఐలినేని నవీన్ రావు**



కాటారం, జూన్ 13, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దుదిల్ల శ్రీను బాబు పై టిఆర్ఎస్ నేత పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని రేగుల గూడెం మాజీ సర్పంచ్ ఐలినేని నవీన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త పదవుల కోసం పనిచేయరని, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతారని తెలిపారు. మం థని నియోజకవర్గంలో స్వర్గీయ శ్రీపాద రావు ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. దుదిల్ల కుటుంబం ప్రజా శ్రేయస్సు కొరకు పనిచేస్తుంది కాబట్టే ఈ ప్రాంత ప్రజలు ఆ కుటుంబాన్ని ప్రతి ఎన్నికలలో గెలిపిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాద రావు నాయకత్వం నుండి శ్రీధర్ బాబు నాయకత్వం వరుకు పని చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు పదవుల కోసం కాకుండ వారు చేసే అభివృద్ధిని చూసి ఆనందపడుతున్నామని తెలిపారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పదవుల గురించి మాట్లాడే అవసరం లేదని వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మీ పార్టీ మీకు టికెట్ ఇస్తదో లేదో తెలుసుకోండి మీరున్న పార్టీ మీకు టికెట్ ఇవ్వకుంటే మీ భవిష్యత్తు కార్యాచరణ ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. ప్రజలు మిమ్మల్ని రిజెక్ట్ చేసిన ప్రతిసారి మీకు మీరే ప్రజల కోసం పోరాడుతున్నట్లు ప్రజల్ని చైతన్యం చేస్తున్నట్లు చెప్పుకుంటూ నియోజకవర్గం లో తిరుగుతున్నారని మండిపడ్డారు.క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలుగా పార్టీలో దశాబ్దాలుగా పని చేసుకుంటూ వస్తున్నామని, నిలెక్క ఊసరవెల్లి లా పార్టీ మారకుండా నీతిగా, నిజాయితీగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. మీకు ప్రజలు అవకాశం ఇచ్చిన ప్రతిసారీ మంథని ప్రాంతాన్ని రక్తపు మరకలతో రాసిన చరిత్ర మీది మీరా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బానిసలూ అనేది ప్రజలు నిన్ను ఎన్నిసార్లు చీ కొట్టిన ఇక్కడే తిరుగుతున్నావు అంటే నువ్వు అసలైన పెద్ద బానిసావని విమర్శించారు.

# గ్రామాల అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

### చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూరు జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల అభివృద్ధే మా అంతిమ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల



యశస్విని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్ మండలంలోని చెర్లపాలెం, గ్రామంలో రూ. 12 లక్షలు, గోపాలగిరి గ్రామంలో రూ. 5 లక్షలు వ్యయంతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నిధులు సి ఆర్ ఆర్ పథకం కింద ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగాపాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.చెర్లపాలెం, గోపాలగిరి నా సొంత గ్రామాలు అని. వీటిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పం అన్నారు. ప్రారంభించిన అభివృద్ధి పనులలో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు గ్రామాభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయన్నారు. ప్రజలకు శుభ్రత, సురక్షిత జీవనానికి మౌలిక సదుపాయాలు అందించడమే మా అంతిమ లక్ష్యం అన్నారు. ఇది ఒక తుది లక్ష్యం కాదు, అభివృద్ధి ప్రయాణానికి ఒక ముఖ్యమైన మెట్టు అని నియోజకవర్గం మొత్తం సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీ పిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల అవసరాలను స్వయంగా గుర్తించి, గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాలలో ఈ అభివృద్ధి పనులు ప్రజలకు నిత్యజీవితానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి మేమంతా కలిసికట్టుగా



పని చేస్తామన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడం మాతో పాటు ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళా సంఘాలు, యువత పెద్ద తదితరులు పాల్గొన్నారు.





# డబ్బు కోసం మేనత్తను హతమార్చిన మేనల్లుడు అరెస్టు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసరమైన డబ్బు కొసం మేనత్తను అతిదారుణం హత్యచేసి ఒంటి మీద వున్న నగలను చోరీ చేసిన మేనల్లుడి గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు 18లక్షల విలువగల సుమారు 170గ్రాముల బంగారు, 34గ్రాముల వెండి అభరణాల తో పాటు పదివేల రూపాయల నగదు,ద్విచక్రవాహనం,ఒక సెల్ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు రేకుల పెల్లి ప్రణయ్ రాజీవ్కాలనీ,మట్వాడా,వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. అరెస్టుకు సంబందించి ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, ఈ నెల 7వ తేదీన గీసుగొండ మండలం, స్థంబాలపల్లి గ్రామానికి చెందిన కొచన స్వరూప వయస్సు 70 సంవత్సరాల వృద్ధురాలిని



ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లుగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ఈస్ట్జోన్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని వృద్ధురాలని దారుణంగా హత్య చేసింది మృతురాలి మేనల్లుడు వరంగల్ మట్టెవాడ ప్రాంతం లోని రాజీవ్ కాలనీలో నివాసం ఉండే రేకులపెల్లి ప్రణయ్ పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ కావడంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం ఉదయం అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు ప్రవేట్ ఉద్యోగాన్ని చేస్తూ వచ్చిన జీతంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు. అలానే తన జల్సాలతో పాటు ద్విచక్ర వాహనం కోనుగోలు చేసేందుకు ఇతరుల నుండి పెద్ద మొత్తం నిందితుడు అప్పులు చేసాడు. డబ్బులు తిరిగి ఇవాల్సిందిగా అప్పు ఇచ్చిన వాళ్లు నిందితుడుపై ఒత్తిడి తీసుకరావడంతో, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించేందుకు గాను తాళం ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో గీసుగొండ, మట్టెవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున మొత్తం నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. అయిన నిందితుడి అప్పులు తీరకపోవడంతో పాటు జల్సాలు మరింత చేయసాగాడు. ఈ క్రమంలో గీసుగొండ స్థంబాలపల్లి గ్రామంలో ఒంటరిగా నివాసం ఉంటున్న మృతురాలైన తన మేనత్తపై నిందితుడి దృష్టి పడిందని తెలిపారు. ఆమె వద్ద పెద్ద మొత్తం లో డబ్బు ఉంటుందని ఆమెను చంపి డబ్బు,బంగారం దోచుకోవచ్చని అలోచనతో నిందితుడు ఈ నెల 7వ తేదీన తన మేనత్త వద్దకు వస్తున్నట్లుగా సమచారం ఇచ్చిన నిందితుడు స్థంబాలపల్లి వెళ్లే మార్గంలో మద్యం దుకాణంలో రెండు బీరు సీసాలను కొనుగోలు చేసి వాటితో తన మేనత్త సంఘటన జరిగిన రోజు సాయంత్రం చేరుకున్నాడు.



నిందితుడు అదే రోజు మేనత్త తో కలిసి మద్యం సేవించిన అనంతరం మృతురాలి ఇంటిలోనే నిద్రించినట్లు పేర్కొన్నారు. మృతురాలైన మేనత్త గాడ నిద్రపోతున్నదని నిర్ధారించుకున్న నిందితుడు వ్యాయామం సామగ్రి అయిన డంబెల్తో మేనత్త తలపై కొట్టడంతో మృతురాలు స్వరూప సంఘటన స్థలంలోనే మరణించినట్లు తెలిపారు. తన మేనత్త మరణించినట్లుగా నిర్ధారించుకోని నిందితుడు ప్రవీణ్ మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు అభరణాలతో పాటు ఇంటిలోని వెండి సామాను, కొంత డబ్బును దోచుకొని వెళ్లినట్టు తెలిపారు అనంతరం నిందితుడు హత్య చేసే క్రమంలో తన చేతికి గాయం కావడంతో నిందితుడు వరంగల్లోని తన ఇంటికి తిరిగి వచ్చి తన ఒంటిపై ఉన్న రక్తమరలతో కూడిన బట్టలను తన ఇంటిపై విప్పి అనంతరం స్థానిక యం.జి.యం వెళ్ళి చేతికి చికిత్స చేయించుకున్నట్లుగా నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన గీసుగొండ్ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డిసిపి అభినందించారు.




## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టు దిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ ఎన్ సి నుండి రాజేష్, టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐ.డి.ఓ.సి లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె. వీరబ్రహ్మాచారీ లతో కలిసి యోగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఇది శారీరక మానసిక సంక్షేమానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రావణ్ కుమార్ డి వై ఎస్ ఒ జ్యోతి,యోగా ఇన్స్ట్రక్టర్ డా.డి. హేమా సుందర్,కమల్, పావని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలను బడిబాట పట్టించాలి

### పిల్లలకు బాల్య దశ నుండే విద్య ఎంతో అవసరం

### పిల్లలకు,గర్భిణీలకు భోజనం వడ్డీంచిన కలెక్టర్

### అంగన్వాడీ కేంద్రాలలో రుచికరమైన ఆహారం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, జూన్ 13,మేజర్ న్యూస్(సూర్య):పిల్లలకు బాల్య దశ నుంచే విద్య ఎంతో అవసరమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన అమ్మ మాట బడిబాట ర్యాలీ లో పాల్గొని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాలను, ప్రి ప్రైమరి పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా చిన్నారులు పూల ను అందచేస్తూ కలెక్టర్ కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీ కేంద్రం లో కూడా స్కూల్ ప్రారంభంకు ముందు బడి గంట కొట్టాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ తానే స్వయంగా బడి గంట కొట్టగా పిల్లలు అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్లారు.ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి ఆ తరువాత ఎగ్ బిర్యానీని చిన్నారులకు, వారి తల్లులకు,గర్భిణీ లకు కలెక్టర్ వడ్డించి తాను కూడా వారితో కలిసి భోజనం చేశారు.ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. పిల్లల తల్లులతో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గల సౌలభ్యాలను, బాల్య దశ నుండే విద్య ప్రాధాన్యత ను పిల్లల తల్లిదండ్రులకి తెలియజేశారు. ప్రతీ తల్లి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు.పిల్లలకి రుచికరమైన ఆహారం తో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందించాలని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై,ప్రభుత్వ పాఠశాలలపై అత్యంత శ్రద్ధ చూపిస్తుందన్నారు.పిల్లలతో పాటుగర్భిణీలు కూడా పౌష్టికాహారాన్ని



తీసుకోవాలని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వలన్నారు. అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కేంద్రాన్ని సందర్శించి పిల్లల్ని పలకరించారు. వారికి కావలసిన వస్తువులను అందించాలని ఉల్లాసాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన మహోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. పూర్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అక్షబ్యాసం చేసి పలకలు,చాక్ పీసులు, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ డిఎస్ వెంకన్న, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంఈఓ కొమరయ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూబీన,ప్రదానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ కుమార్, ఆర్ఐ సతీష్,ఏపీఎం కడారి కుమార స్వామి,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సూపర్వైజర్ సంధ్యారాణి,సుజాత, అంగన్వాడీ టీచర్లు రాణి, సరోజ,ప్రభ, సునీత,చిన్నరాణి, స్వరూప,లిఖిత భవాని,మాధవి,ఆశలు,ఏ ఎన్ ఎం లు,వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.






# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### ఎలుకుర్తిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కలెక్టర్

గీసుగొండ జూన్13 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు వచ్చిన ప్రతి ఆర్జీని పరిశీలించి సమస్యను పరిష్కారమయ్యేలా చూస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం గీసుగొండ మండలం ఎలుకుర్తి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొని భూ సమ





స్యలపై అర్జీలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగొద్దన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టంతో పరిష్కార మార్గం చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి.రియాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

### ఆరోగ్య కరమైన పరిసరాలు ఏర్పాటు చేయాలి

### పరకాల మండల విద్యాశాఖ అధికారి రమాదేవి

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పాటు చేయాలని పరకాల మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అన్నారు. శుక్రవారం పరకాల మండల కేంద్రంలో పాఠశాల లో పారిశుద్ధ్యం పైన స్వచ్ఛ వర్కర్లకు ఆర్ పి బి. బిక్షపతి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎంఈఓ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ పరిశుభ్రత ను స్వచ్ఛ వర్కర్లు నిర్వహించాలని, హెచ్ఎం లు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మార్సి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యాలయంలోని అన్నింటిని శుభ్రపరిచారు. ఇదే రీతిలో పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం లు పాల్గొన్నారు.




# అగ్నిప్రమాద బాధితునికి బియ్యం అందజేత

టేకుమట్ల జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో వనం భద్రయ్య అనే వ్యక్తి ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు కుటుంబాన్ని సందర్శించి ప్రమాదాన్ని గల కారణాలు అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు మాట్లాడుతూ వనం భద్రయ్య కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడం చాలా బాధాకరమని, ఇల్లు కాలిపోవడం వల్ల వనం భద్రయ్య కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయారని, వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, ఎమ్మెస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య, ముదిరాజ్ కుల పెద్దమనిషి తుమ్మల నాగరాజు,



రామ్ కుమారస్వామి,మాదారపు మల్లికార్జున్,మచ్చ రాజేష్,శెట్టి మొగిలి తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి మధుసూదన్

కాటారం, జూన్ 13 ,మేజర్ సూర్య న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు వర్షాకాలం ప్రారంభం కానున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటాయని ప్రజలు,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్ ను పరిశీలించి అందుతున్న ల్యాబ్ లో అందుతున్న సదుపాయాల గురించి అడిగి



తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషంట్ల సంబంధించిన సేవలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్, డాక్టర్ మౌనిక, ల్యాబ్ టెక్నీషిన్ సాగర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఏం చేసింది.

### కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్,

### బి సి సెల్ మండల అధ్యక్షులు ఆశాడపు మల్లయ్య

తాడ్వాయి జూన్13మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్ల పంపిణిపై అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పుతాం అని కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన శ్రీనివాస్ బి సి సెల్ మండల అధ్యక్షులు ఆశడపు మల్లయ్య అన్నారు. శుక్రవారం కాల్వపల్లి లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్టం లో రెండు సార్లు బి ఆర్ ఎం పార్టీ అధికారంలోకివచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో నిరూపణ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు బురద జల్లడం సరైన పద్ధతి కాదన్నారు .మండలంలో అత్యంత వెనుక బడ్డ కాల్వపల్లిలో నీరు పేదలకు 49 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దన్నారు.అదే బి ఆర్ ఎస్ పార్టీ కాల్వ పల్లి లో పది సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేదన్నారు ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్క కు దక్కుతుందన్నారు.నిరంతరం ప్రజా సేవ కోసం పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చింది .మంత్రి సీతక్క కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతి జరిగితే నిరూపించాలని వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న టీ న్యూస్ ఛానల్ ఖబడ్దార్ అనీ అన్నారు. గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్న సోయి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎందుకు లేదని ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదలైం



దన్నారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి పేదలకు ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తామన్నారు.మళ్ళీ దసరా పండుగ సందర్భముగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి అంతే కానీ సీతక్క మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాంమని హెచ్చరించారు.కొంత మంది మీడియా సోదరులు తప్పుడు ప్రచారం చేయటం పద్ధతి కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మానవతా విలువలను పెంపొందించుకోవాలి.గత పదేండ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తాం అని ఎందుకు నిర్మించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను,విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్,ఎస్ టీ సెల్ నాయకులు పురుషోత్తం నారాయణ, కుర్రి సమ్మయ్య,కొప్పుల కార్తీక్, ఆదివాసీ,పిరిల శ్రవణ్ ఆదివాసీ, కుడుముల సుగుణ,ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి





## గోపాల్ నాయక్

### గ్రామాల్లో పండుగలా ముగ్గు పోసే కార్యక్రమం

### పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేత

చెన్నారావుపేట, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నామని, పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసి కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేసున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంది గడ్డ తండా, గొల్లభామ తండా గ్రామ పంచాయతీ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గోపాల్ నాయక్ పదేళ్లలో ఇల్లు , రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజలు వేడుకున్న గాని గత బీ ఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయాలకు ఆతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు. మొదటి విడతల్లో ఇండ్లు రానివారు. రానున్న రెండు, మూడు విడుతలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం సాగుతుందని ఎవరు ఆదర్యా పడోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, వీరన్న, గొల్లభామ తండా గ్రామ అధ్యక్షుడు బాలు, ఆంబోతు స్వామి, బానోతు బాలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్







కన్నాయిగూడెం, జూన్13(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండలం లోని దేవాదుల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున ఉదయం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా ప్రభుత్వ కార్యక్రమం అయినటువంటి బడిబాట లో భాగంగా దేవాదులలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసానికి ముఖ్య అతిధిగా కన్నాయిగూడెం ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ హాజరయ్యారు. బడిలో కొత్తగా చేరే నూతన విద్యార్థులకి పలకలు పంపిణీ చేసి, అక్షరాభ్యాసం చేయించారు. ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల దేవాలయం లాంటిదని , భవిష్యత్ లో చదువు అనే ఆయుధంతో దేనినైనా సాధించవచ్చు, అలాంటి విద్యకు మొదటి అక్షరాభ్యాసాన్ని నన్ను ఆహ్వానించి,ఉపాధ్యాయులు సమక్షంలో దేవాదుల స్కూల్ లోని ఈ చిన్నారులతో అక్షరాభ్యాసాన్ని చేయించడం సంతోషంగా భావిస్తున్న, కార్యక్రమంలో దేవాదుల ప్రధానోపాధ్యాయులు. ఏ. అంజయ్య, జడ్పీఎస్ఎస్ గూర్రేవుల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు కె. చక్రధర్, అమ్మ ఆదర్శ స్కూల్ చైర్మన్ సునామని , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మభవాని కళ్యాణోత్సవం



స్టేషన్ ఘనపూర్, జూన్13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో పరంజ్యోతి అమ్మ భవాని కల్యాణం శుక్రవారం వేద పండితులు పాలకుర్తి శ్యామ్ శర్మ మంత్రోచ్చరణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త జొన్నల రాజేశ్వరరావు మాట్లాడుతూ లోక కల్యాణ నిమిత్తం తాము అమ్మభవాని మాత కల్యాణ ఉత్సవాలు గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు.గత 10 సంవత్సరాల క్రితం తమ స్వంత ఖర్చులతో ఆలయ నిర్మాణం చేపట్టి అమ్మవారిని కొలుస్తున్నామని పేర్కొన్నారు.వాస్తవానికి ప్రతి సంవత్సరం జూన్ 9 న కళ్యాణం జరపాల్సి ఉండేది కానీ జూన్ నెల మొత్తం ఉత్సవ సంబరాలు జరపడం జరుగుతుందన్నారు.ఈ దివ్య మంగళ కల్యాణంలో పాల్గొన్న వారికి కళ్యాణప్రాప్తి ,సంతానా ప్రాప్తి కల్గడంతో పాటు ఆనంద మయం కలుగుతుందని ఆధ్యాత్మిక అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ ఉత్సవంలో వరంగల్,హన్మకొండ, జనగామ జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్నల రాజేశ్వరరావు శ్రీలత,జొన్నల మధుకర్ మంజుల,జొన్నల రవీందర్ నాగకుమారి,జొన్నల సోమేశ్వర్ సంగీత,జొన్నల సుజిత్ కుమార్ రవళి దంపతులు,భక్తులుపాల్గొన్నారు.

# తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి



మల్హార్, జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్ల అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందవలసింది గా శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 2025 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారని 8 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ లో మంచి ర్యాంకు సాధించారని తాడిచెర్ల కళాశాలలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన విద్య బోధన అధ్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థినులకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత పాఠ్య పుస్తకాలు, స్కాలర్షిప్ల పంపిణీ జరుగుతుందని విద్యార్థులు ఇంతకుముందు వార్షిక పరీక్షలు రాయడానికి సుదూర ప్రాంతమైన కాటారం వెళ్లవలసి వచ్చేదని కానీ మార్చి పబ్లిక్ పరీక్షల నుండి తాడిచెర్ల కళాశాలలోనే ప్రయోగ మరియు వార్షిక పరీక్షల సెంటర్ ఏర్పాటయిందని విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాడిచెర్ల కళాశాలలో అడ్మిషన్ తీసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయదేవి కోరారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి అడ్మిషన్లకై ఈ క్రింది నంబర్లను సంప్రదించాలని కోరారు 9000499156,9849468236.

# తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య

## డీఈవో వాసంతి

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం అని హనుమకొండ డిఇఓ వాసంతి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారినీ వాసంతి ముఖ్య అతిథిగా హాజరైనారు. డీఈవో ముందుగా సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి టెంకాయ కొట్టింది. అనంతరం వేద మంత్రోత్సవాల మధ్య పండితులు మంత్రాలు చదవగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. డి ఈ ఓ విద్యార్థులను తన ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయించారు. మండల విద్యాశాఖ అధికారీ కున్సోతు



హనుమంతరావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, భీముడి లక్ష్మి తాళ్లపల్లి మంజుల శీలం సరిత విద్యార్థులను తమ ఒడిలో కూర్చోబెట్టుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ అక్షరం అంటే నశించనీదని ,అభ్యాసం అంటే నేర్చుకోవడం అని అర్థం అని అన్నారు. వీటిని నేర్చుకోవడానికి చేసే తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య లభిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ చేపించాలని తెలిపారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉందన్నారు. అన్నారు. ఈ



సందర్భంగా చర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని డిఇఓ అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ కున్సోతు హనుమంతరావు, సిఎంఓ బద్దం బాల్రెడ్డి ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ,అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమా ,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్ ,మేకల సత్యపాల్, ఐ ఆర్ టి రమేష్, అంగన్వాడీ టీచర్స్ బీమడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# సీబీఎస్ఈ పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘనపూర్, జూన్13,మేజర్ న్యూస్(సూర్య):విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక (జెఏసి) డిమాండ్ చేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మండల విద్యా వనరుల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కొమురయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్బన్, రూరల్ ప్రాంతాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా విద్యార్థులకు సీబీఎస్ఈ, ఐఐటి, ఎంసెట్ క్లాస్ లు చెప్తామని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండానే పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ప్రచారం చేసి విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలకు ఫైర్ సేఫ్టీ లేకుండానే విద్యాశాఖ అధికారులు ఓపెనింగ్ పర్మిషన్ ఇచ్చారని విమర్శించారు. పాఠశాలను ఎంక్వయిరీ చేయకుండానే రిపోర్ట్ ఇవ్వడంతో హడావుడిగా రిటైర్మెంట్ అయిన డిఇఓ పర్మిషన్ ఇచ్చారని గుర్తు చేశారు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసినా పత్రాలను పరిశీలించి పాఠశాల అనుమతి రద్దు చేయాలని కోరారు. కేవలం ఎల్ కేజీ విద్యార్థికి సుమారు 20 వేల రూపాయలు పైనే ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అమలు పరచకపోవడం సరికాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాల్సిన అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు



పలకడం దారుణమన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా యాకన్న రాథోడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్, బిజెవైయం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షుడు మునిగాల పవన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నూనావత్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.



## జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం మండల ఇన్చార్జి గోసంగి దుర్గ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగల హాజరై మాట్లాడుతూపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గద్దెల నిర్మాణం చేయాలని ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున జులై 7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను పార్టీలకతీతంగా ఆహ్వానించి సత్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన సారంగపాణి మాదిగ, వంకాయల సతీష్ మాదిగ, మంతెన అన్వేష్ మాదిగ, మంతెన శివశంకర్ మాదిగ, మెంతన నాగరాజు మాదిగ,మంతెన చిరంజీవి మాదిగ,మబ్బు నరేష్ మాదిగ, పుల్లూరి నర్రాజు మాదిగ,కోకిల నవీన్ మాదిగ పాల్గొన్నారు.

## గంట కళావతి ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జన్మదిన వేడుకలు



పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు బండి సారంగపాణి జన్మదిన వేడుకలు శుక్రవారం పరకాల పట్టణంలోని డి రెస్టారెంట్ లో బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మహిళా నాయకులు ఆయన కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో వీర్ల పాప, జి. రజిత, దాసరి పద్మ, వసంత, రాణి, రాసూల, ఉమ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పరిశీలించిన నోడల్ అధికారి



పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ ప్రాంతాలను మరింత అభివృద్ధి పరుచుటకు ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల కార్య చరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ పరి శీలించారు. తొలిత పరకాల పురపాలక కార్యాలయంలోని స్వయం సహయ సంఘాలు, మెప్మా సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ 100 రోజుల ప్రణాళికలో స్వయం సహాయక సంఘాలు, మెప్మా సిబ్బంది అవలంభిస్తున్న పాత్రను నోడల్ అధికారి కి వివరించారు. అనంతరం పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ పై కమిషనర్ వెంకటేష్ తో కలిసి నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారి అంగన్వాడీల్లో చేర్పించాలి

### సూపర్వైజర్ పారిజాతం



చెన్నారావుపేట, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య : ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని సూపర్వైజర్ పారిజాతం అన్నారు. అమ్మ బాట అంగన్వాడి బాట , కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని నర్సంపేట ప్రాజెక్ట్ తిమ్మరాయని పహాడ్ సెక్టర్లోని లింగగిరి సెంటర్ 1 లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి రెండున్నర సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలోకి తీసుకురావాలని తెలియజేశారు. మండలంలో ని పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టి గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. అనంతరం చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ వడ్డించారు. అంగన్వాడి కేంద్రంలోని పౌష్టికాహారంతో కూడిన వసతులు ఆహారంతో పాటు ప్రాథమిక విద్య అందుతుందన్నారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పూలమ్మ, సాంబలక్ష్మి, ఆయా పద్మ, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, గర్భిణీలు , బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూసమస్యల పరిష్కారానికై భూభారతి 2025 నూతన చట్టం ద్వారా భూ సమస్యలున్న రైతులందరూ పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ పరకాల మండలంలో అమలవుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతులందరూ తమ సమస్యలను పరిష్కరించడం కోసం సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ ఇట్టి సదవశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సదస్సులో ఆర్ఐ అశోక్ రెడ్డి సర్వేయర్ విజయ్ కుమార్ ,రెవెన్యూ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం లో పాల్గొన్న డిఈఓ, ఆర్డిఓ

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో హనుమకొండ జిల్లా విద్యాశా ఖాధికారి డి. వాసంతి, పరకాల ఆర్డి ఓ డాక్టర్ కె. నారాయణ, సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి , పరకాల, మున్సిపల్ కమిషనర్ , ఎంఈఓ రమాదేవి, తాజా మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతిలు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్పి లు, మండల విద్యావ నరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## శివునిపల్లి హైస్కూలులో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

స్టేషన్ ఘనపూర్, జూన్ 13,మేజర్ న్యూస్(సూర్య):వంద రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పురపాలక సంఘం కమిషనర్ గొడిశాల రవీందర్ గౌడ్ ఆదేశాల మేరకు సిబ్బంది పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిం చారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రంలో పాఠశాల ఆవరణలో గల పిచ్చి మొక్కలు గడ్డిని తొలగించారు.అలాగే స్కూల్ లోని పరిసర ప్రాంతా లను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్, సీనియర్ అకౌంటెంట్ నితిన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సందీప్, సుమలత,సీఆర్పీ వెంకటేశ్వర్లు, పీడి కొండ రవి,ఉపాధ్యాయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

### అభివృద్ధిని చూడలేకే అసత్య ఆరోపణలు

### కాంగ్రెస్ పార్టీతోనే తాను ఈ స్థాయికి చేరాను

### మేం బానిసల కాదు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు



కాళేశ్వరం, జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య: శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదని అభివృద్ధిని చూడలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని తాను కాంగ్రెస్ పార్టీ మూలానే ఈ స్థాయికి చేరానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తనకు అత్యున్నత స్థానంతో పాటు సరైన గుర్తింపు నిచ్చిందని అన్నారు. గురువారం మంథని లో మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ కాంగ్రెస్ నాయకులపైకపటప్రేమ నటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్యాయం జరిగిందని అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాడని ఆయన అన్నారు. కేవలం తన ఉనికిని కాపాడుకోవడానికి మంత్రిని నియోజకవర్గంలో తనకు స్థానం లేదని తెలిసి ఉనికి కోసమే ఈ తప్పుడు ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ నాయకులపై కపట ప్రేమ నటిస్తున్నాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు 1984 సంవత్సరంలోనే మహాదేవ్ పూర్ సమితి కోఆప్షన్ సభ్యునిగా ఆనాటి నాయకుడు శ్రీపాదరావు అవకాశం కల్పించాడని జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు గా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారని, కాంగ్రెస్ పార్టీ నుంచి రెండుసార్లు మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించారని తనకు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ వల్లే వచ్చిందని ఆయన అన్నారు అదేవిధంగా మాదాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి సైతం ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు తనకు ఇప్పించాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాను సీనియర్ నాయకునిగా గుర్తింపు ఉందని అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు తన గుర్తిస్తు, ఉన్నతమైన స్థానం ఇస్తున్నాడని అదేవిధంగా పార్టీలో తనకు సముచితమైన న్యాయం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మంతిని నియోజకవర్గంలో సీనియర్ నాయకులకు న్యాయం జరగటంలేదని పుట్ట మధుకర్ వ్యాఖ్యలో వాస్తవం లేదని ఈ ప్రాంతంలో ప్రతి ఒక్క నాయకునికి సరైన సమయంలో సరైన విధంగా అవకాశం కల్పించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబు దేనిని ఆయన అన్నారు. సముచిత స్థానం అనేది టిఆర్ఎస్ పార్టీలో ఉందా అని ఆయన ప్రశ్నించారు పుట్ట మధుకర్ ఆయన పదవిలో ఉంటూనే ఆయన సతీమణి అయిన శైలజకు మంతిని మునిసిపల్ చైర్మన్ పదవి ఇప్పించాడని ఆయన ఇతర నాయకులకు ఆ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు మంథని నియోజకవర్గంలో పుట్ట మధుకర్ తో పాటు ఆయన కొడుకు తిరిగిన విషయం మరిచి పోరాదని ఆయన గుర్తు చేశారు. మంథిని నియోజకవర్గంలో దుద్దిల్ల కుటుంబ సభ్యులు తిరగడం, వారి స్వగ్రామంలో ప్రజలను కలవడంలో తప్పేమిటని ,దీన్ని ఓర్చుకోలేని పుట్ట మధుకర్ తన ఉనికి అడ్రస్ లేకుండా పోతుందనే అక్కసుతూనే ఈ విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలు మభ్యపెడుతున్నానని అతని మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ప్రజలు మరో మారు ఆయనకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు సరైన న్యాయం జరుగుతుందని, అందుకే బడుగు బలహీన వర్గాలు మంథని నియోజక వర్గంలో శ్రీధర్ బాబుకు అండగా నిలుస్తున్న విషయం మరిచిపోరాదన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు ఎన్నడూ ప్రజల మద్దతు ఉంటుందని లేనిపోని ఆరోపణ చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలోలేరని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు.

#### శీను బాబు పై విమర్శలు సమంజసం కాదని

కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న దుద్దిల్ల శీను బాబును విమర్శించడం పుట్ట మధుకు తగదని మహాదేవ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు. మంథని నియోజకవర్గంలో పాటు పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృ షి చేస్తున్నాడని కార్యకర్తలకు అండదండగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటూ నాయకులకు కార్యకర్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అన్ని వర్గాల వారికి చేయుతనిస్తున్న వ్యక్తిని విమర్శించే స్థాయి పుట్టమదుకు లేదన్నారు కాంగ్రెస్ పార్టీలో శ్రీనుబాబుకుపదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమని కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు పుట్ట మధుకులేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# ఆయిల్ ఫామ్ పంటపై అధిక లాభాలు



### ఆయిల్ ఫామ్ ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు అధిక ఆదాయం పొందవచ్చు

### జిల్లా ఆయిల్ పేడ్ అధికారి శంకర్

జనగామ టౌన్.జూన్ 13(సూర్య):-శుక్రవారం రోజున నర్మెట్ట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ శంకర్ మాట్లాడుతూ రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఆయిల్ ఫామ్ ముక్కలు ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడిస్తాయి అని మొదటి మూడు సంవత్సరాల్లో అంతర పంటలు వేసుకోవచ్చు అని దీనికి చీడపీడల బెడద ఎక్కువగా ఉండదు కోతుల బెడద ఉండదు అకాల వర్షాలు ఎదురుగాలులు వడగాలులో సమస్యలు ఉండవుబిందు సేద్యం ద్వారా నీరు మరియు ఎరువులు అందించవచ్చు 50% వరకు నీరు ఎరువులు ఆదాయం చేసుకోవచ్చు కూలీల ఖర్చు తగ్గుతుంది. గెలలు ప్రతి 15 రోజులకు ఒకసారి కోయవచ్చు అంతర పంటలుగా వరి కాకుండా అన్ని పంటలు వేసుకోవచ్చు ఎకరానికి ఖర్చులు పోను లక్ష యాభై వేల రూపాయలు ఆదాయం వస్తుంది. అంతర పంటలతో అదనపు ఆదాయం పొందవచ్చు. నాలుగు సంవత్సరాల పాటు నిర్వాహణ ఖర్చుల కింద ఎకరానికి 4200 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది గెలలు ఆయిల్ ఫీడ్ మాత్రమే కొనుగోలు చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్మెట మండల ఆయిల్ పేడ్ అధికారి హరిబాబు పి ఎం ఓ రాజేందర్ జైన్ డ్రిప్ కంపెనీ డిస్టిక్ కో ఆర్డినేటర్ భూసా రమేష్ యాదవ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ మంచిల్లా ప్రభాకర్ ఫినోలెక్స్ డ్రిప్ ఫీల్డ్ కోఆర్డినేటర్ తలకొక్కుల వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు

## హాట్యా తండా పంచాయతీ పరిధిలో పల్లెబాట కార్యక్రమం గ్రామాల్లో పర్యటించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సి రాజేందర్ రెడ్డి





పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)ప్రతి తండా, ప్రతి పల్లె అభివృద్ధిలో భాగం కావాలి. అదే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు.పాలకుర్తి మండలంలోని హాట్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దాసుగూడెం, లచ్చు నాయక్ తండా, ముస్కుల్లగూడెం గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా ఆ గ్రామాలన్నీ తిరిగి ప్రజలతో ముఖాముఖీగా ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఈ తండాల్లో పర్యటించాక ఇక్కడి ప్రజల ప్రేమకు ముగ్ధులను అయ్యాను తాగునీటి కొరత, విద్యుత్ లోపం, రహదారి సౌకర్యాల లేమి వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎమ్మెల్యేతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పల్లెబాట మా నాయకత్వం ఎంత సమగ్రంగా, ప్రజల జీవితాలకు అంకితంగా పని చేస్తుందో చూపించే వేదిక. మా ప్రభుత్వ పాలన ప్రజల మధ్య నుంచే మొదలవుతుంది. వారి సమస్యలే మా కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం గ్రామస్థులు తమ సమస్యలు నేరుగా వివరించారు. మహిళలు తమతో ఇలా సమస్యలు వివరించడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,వీరమనేని యాకాంతరావు, మహ్మద్ మదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్ మరియు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఆయిల్ పామ్ తో రైతులుకు మంచి ఆదాయం

### ఎ. జె. శాంతి ప్రియదర్శిని



మహబూబాబాద్ టౌన్ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామం లోహెచ్. జె. శాంతి ప్రియదర్శిని, మహబూబాబాద్ ఉద్యాన అధికారి శుక్రవారం ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళా లో భాగంగాకాత్రాల ఉమ అనే రైతు 3.00 ఎకరాల వ్యవసాయ భూమి లో ఆయిల్పామ్ మొక్కలు నాటడం జరిగింది. అనంతరం గ్రామలో నీ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారుఉద్యాన శాద్వారా మామిడి, జామ, నిమ్మ, కూరగాయలు కొరకు పందిరి మరియు ఆయిల్ పామ్ సాగు కోరకు రాయితీలపై అవగాహన కల్పించారు . ఆయిల్ పామ్ తో రైతులు మంచి ఆదాయం వస్తుందవివరించారు.ఈ కార్యక్రమ లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి బి. శ్రీకాంత్, కుమార్ ఇరిగేషన్ కంపెనీ డీసీవో అశోక్, ఎఫ్ సి ఓనవీన్ మరియు మహేంద్ర ఏపీసీ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి కె.అశోక్ మరియు కంబాలపల్లి ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# రైతులు సంఘటితంగా ఉద్యమించాలి




### ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేసిన నాయకులు

పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతులు సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కి అందజేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ 2014 నుండి 2 లక్షల వరకు రైతు పంట రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేసి తిరిగి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నాటినుండి పెండింగ్లో ఉన్న రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేసి 2025 26 వానాకాలం రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు.భూ సదస్సులో సదా బైనమా దరఖాస్తులు తీసుకొని ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులందరికీ పట్టా పాస్ బుక్కులు జారీ చేయాలన్నారు.పార్లమెంటులో కిట్టుబాటు ధర చట్టం కోసం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న కేంద్రం కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నూతన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా చట్టం తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ చట్టం ద్వారా రైతుల భూకామాతలను కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం మండల కన్వీనర్ బెల్లి సంపత్,ముస్కు ఇంద్రారెడ్డి, మాసంపల్లి నాగయ్య, కౌడ గాని మల్లేష్, బెల్లి యాకన్న, గణపురం సునీల్, జి ఎల్లయ్య, పరశురాములు, దారావతు రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం







### హాజరైన జనగామ జిల్లా విద్యాధికారి భోజన్న

పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో ని పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కాయాక్రమానికిపాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ అధ్యక్షతన వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా విద్యాధికారి భోజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి, అభినందించారు. పాఠశాల మొత్తాన్ని వివిధ రకాల బొమ్మలు,అభ్యసన అంశాలతో అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చుతో పాఠశాలను ఈ విధంగా తీర్చిదిద్దడం అనేది అపూర్వ విషయంగా పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ మరియు పాఠశాల అంతట 200 కు పైగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం ఉట్టిపడే విధంగా ఉందని, పాఠశాల గోడలపై ఉన్న చిత్రాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తే పిల్లలు సమర్థవంతంగా నేర్చుకోగలరని పాఠ్య పుస్తకాలలోని దాదాపు అన్ని అంశాలను గోడలపై చిత్రీకరించడం ఒక అద్భుతం అని ఆయన కొనియాడారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, టెంపుల్ కాలనీ ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, మరియు ప్రాథమిక పాఠశాల పాలకుర్తి మరియు టెంపుల్ కాలనీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, ఎయిర్ ఇండియా కంపెనీ మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి కాళోజి వాకర్స్ అసోసియేషన్



మహబూబాబాద్ టౌన్ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం మరియు ఎయిర్ ఇండియా వారు మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, పెద్ది వెంకన్న, హట్యా నాయక్, పొక్కుల సదానందం, బుర్ల ప్రభాకర్, మేడ వెంకట్, జిలకర శ్రీహరి, ఓలం విద్యాసాగర్, కొడం శ్రీనివాస్, నరసింహారావు, జరుపుల వీరన్న, హేమంత్ రెడ్డి,బద్రు, శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకన్న, పొక్కుల , పరమాత్మ చారి, నేతుల వెంకన్న, దేవ్ సింగ్వెంకటేశ్వర్లు,రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక -బయ్యారం తహశీల్దార్ నాగరాజు



బయ్యారం,మేజర్ న్యూస్ సూర్య.జూన్ 13.మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై ఇండ్లను నిర్మించుకునే లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందచేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ సిహేచ్.నాగరాజు తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఇందిరమ్మ ఇండ్లకు తహసీల్దార్ జారీచేసే కూపన్ల ద్వారా అందుబాటులో ఉన్న ఇసుక ర్యాంపుల నుండి ఉచితంగా ఇసుక తెచ్చుకోవచ్చని ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈ యొక్క లెటర్ తప్పనిసరిగా తీసుకోనీ తహశీల్దార్ కార్యాలయంలో ఇచ్చినయెడల వారికి ఇసుక కూపన్లు ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్ల కు ఉచిత ఇసుక కూపన్లు... తహశీల్దార్ వివేక్..

కేసముద్రం,జూన్ 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లు అందజేయనున్నట్లు కేసముద్రం మండల తహశీల్దార్ వివేక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హౌసింగ్ ఏఈ సూచన మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఎటువంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచిత ఇసుక కూపన్లు అందజేయబడతాయని తెలిపారు. లబ్ధిదారులు ఎక్కడ ఎవరికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని,కూపన్లు పొందిన అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇసుకను పొందవచ్చునని తహసీల్దార్ వివేక్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ టౌన్ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య) సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల రావు, ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ లోని ఇందిరానగర్ కాలనీలో ఈ సీజనల్ లో వచ్చే వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, మెదడువాపు లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించారు. దోమలని పుట్టనివ్వకుండా కుట్టనివ్వకుండా అరికట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వ్యాధి వచ్చిన తర్వాత కాకుండా వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలైన ఇంటి పరిసర ప్రాంతాలలో మురికిగుంటలు లేకుండా చూసుకోవాలని, మురికిగుంటలలో పాడైన ఆయిల్, ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమల పెరుగుదలను లార్వాలను అరికట్టొచ్చని సూచించారు. ఈ వర్షాకాలంలో వేడి వేడి ఆహార పదార్థాలు, కాచి చల్లార్చి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. దీని ద్వారా చాలావరకు



వ్యాధులను అరికట్టొచ్చని ప్రజలంతా డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులను అరికట్టడానికి వైద్యులు ,వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, వడ్డెబోయిన శ్రీనివాస్, అంచూరి పురుషోత్తం, శ్రీనివాస్, సక్కుబాయి, ఏఎన్ఎం లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి.

### -తిరుమల ప్రభాకర్ రెడ్డి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 13.గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నివాసాల ప్రాంతం మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు,సామాన్యులతో సహా వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తమ ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు ప్రభాకర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ని సందర్శించిన రైతులు



పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం చెన్నూర్, ఈరవెన్ను గ్రామాలలో సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ గ్రామాల రైతు సంఘాల సభ్యులను హైదరాబాదులో గల భారత ప్రభుత్వ ఆధీనంలో గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ కి సందర్శించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంబరాల్లో భాగంగా ఒకరోజు వర్క్ షాప్ -12 జూన్ ,2025 రోజున భారత ప్రభుత్వ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగిన సదస్సులో పాల్గొనుటకు ఈరవెన్ను గ్రామ రైతు సంఘ సభ్యులు చెన్నూరు గ్రామ రైతు సంఘ సభ్యులు పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చ గోష్ట లో పాటు విషయాలపై నివృత్తి చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపుల్ సెక్రెటరీ,వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు దృష్టికి వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రైతుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం మళ్ల అంశములపై సుదీర్ఘంగా చర్చించినారు. ఈ కార్యక్రమంలో సిరి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సిరి శ్రీనివాస్ పాలకుర్తి మండలకోఆర్డినేటర్ చిదిరాల ఎల్లయ్య, చెన్నూరు రైతు సంఘ సభ్యులు కారుపోతుల శ్రీనివాస్, లొంక కొమరయ్య, కారుపోతుల వెంకటయ్య,కారుపోతుల వేణు,అంజయ్య,అంజిరెడ్డి, ఎండీ.నాసర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లోని ప్రతి గ్రామము లో ఎమ్మార్పీఎస్ నూతన దిమ్మెల ఏర్పాటు చేసుకోవాలి...

### జులై 7 తేదీన గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి..



కేసముద్రం, జూన్ 13: కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ జులై 7 తారీఖున ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో దిమ్మెల నిర్మాణం చేసుకోవాలని, జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద సాయిబాబా మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ ,వంగాలి రవి మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులుకొమ్ము రవీందర్ మాదిగ,చింతకుంట్ల యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.





వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్ఐ తిరుపతి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జూన్ 13.ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాంజీ హెచ్చరించారు.శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతితో కలిసి కొత్త పేట-గంధంపల్లి గ్రోమోర్, శ్రీ దివ్య విత్తన,ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్ బోర్డు, గోదాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పనిసరి అని, స్టాక్ బోర్డ్ రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని, స్టాక్ బోర్డుపై ఉన్న స్టాక్ రిజిష్టర్ లో సరిపడేలా ఉండాలన్నారు. గడువుదాటిన విత్తనాలను రైతుకు అమ్మజూపితే లైసెన్స్ లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# కార్మిక శాఖ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి...

### కార్మిక సమస్యలను పరిష్కరించాలి..

### అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఏ.ఐ.సి.టి.యు)

### తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న...



కేసముద్రం, జూన్ 13: తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక శాఖ కార్యాలయా లలో గల ఖాళీ పోస్టులను భర్తీ చేసి కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సంయుక్త లేబర్ కమిషనర్ చంద్రశేఖర్ కు శుక్రవారం ఏఐసీటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ..కార్మిక శాఖ కార్యాలయాలలో వివిధ స్థాయిల పోస్టులు ఖాళీగా ఉండటం వలన కార్మికుల సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించపడుట లేదని,కార్మికులు క్లైములు నెలలు గడుస్తున్న పరిష్కరించడం లేదని, రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసి కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించా లని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రప్రతాప్, రాష్ట్ర అధ్యక్షులు తుడం అనిల్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మేక మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ




### కాలం చెల్లిన విత్తనాలను, ఎరువులను అమ్మకూడదు,

### -మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్

పెద్దవంగర, జూన్ 13, (సూర్యా న్యూస్)పెద్దవంగర మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ షాపును, అవుతపురం గ్రామం లో ఉన్న రైతు ఆగ్రోస్ కేంద్రాన్ని, మరియు మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ ను మండల వ్యవసాయ అధికారి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్ మాట్లాడుతూ విత్తన డీలర్లు లైసెన్స్ ఎక్స్పైరీ డేట్స్, లైసెన్స్ నందు గోదాము నందు సెల్ పాయింట్ యొక్క హౌస్ నెంబర్లు,ప్రతి దుకాణం లైసెన్సును అందరికీ కనపడేలా డిస్ప్లే చేయడం, స్టాక్ రిజిస్టర్ ను మెయింటైన్ చేయడం, కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు పురుగుల మందులను నాట్ ఫర్ సేల్ అని రాసి పక్కన పెట్టడం, వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేసిన బ్యానర్ షాపు ముందు డిస్ప్లే చేయడం,

ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి తప్పనిసరిగా రైతు పేరు లాట్ నెంబర్ డీలర్ సంతకం రైతు సంతకం విత్తనం యొక్క పూర్తి వివరాలు, ఎక్స్పరి డేట్ ను మెన్షన్ చేసిన తర్వాతనే రైతుకు ఇవ్వాలి. తప్పనిసరిగా ఈ నిబంధనలను పాటించాలి లేనియెడల దుకాణం సీజ్ చేయబడునని డీలర్లకు సూచించారు.

## రంగాపురం పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం...



కేసముద్రం, జూన్ 13: ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎంపీ యుపీఎస్ రంగాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని, అంగన్వాడీలో చదివిన పిల్లలందరూ మన పాఠశాలలో చేరడం చాలా అభినందనీయం అన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను కూడా మన పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవి ,షాహిదా, రమేష్ ,సరిత ,సంతోష్,కృష్ణమూర్తి ,చైర్ పర్సన్ సుభద్ర, అంగన్వాడీ టీచర్లు జయమ్మ ,సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ నిధుల మంజూరు పై మిన్నటిన సంబరాలు





మహబూబాబాద్ టౌన్ జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సహకారంతో మహబూబాబాద్, మున్సిపాలిటీకి 50 కోట్లు కేటాయించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మదర్ థెరీసా సెంటర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు నీరుటి సురేష్, రాజు, ఎడ్ల రమేష్, ఖలీల్, ఫెరోజ్, ఫయాజ్, లకావత్ పద్మ, లక్ష్మి, శ్రీనివాస్, కమలాకర్, పోతరాజు రాజు, పద్మం ప్రవీణ్ కుమార్, హరి సింగ్, చరణ్, నారాయణ, లక్ష్మి నారాయణ, శ్రీను, కోడి శ్రీనివాస్, దేవుడు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ( డి ఎల్ ఎస్ ఏ) ప్యార లీగల్



### వాలంటరీ ( పి ఎల్ వి ) లకు ఐడి కార్డులు అందజేత

జనగాం టౌన్ జూన్ 13 ( సూర్య ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యారా లీగల్ వాలంటరీలకు ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది. ఈనాటి సమాజంలో బడుగు బలహీనవర్గాల పేదలకు న్యాయం జరగాలంటే వారు న్యాయస్థానాల వరకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నందున అలాంటి పేదవారికి న్యాయపరమైన సమస్యలు గుర్తించి చట్టాలలోని సెక్షన్లు తెలిపి వారికి న్యాయం చేసే విధంగా ప్యారా లీగల్ వాలంటీర్లను తయారు చేసి శిక్షణ ఇచ్చి సమాజంలోని సేవా కార్యక్రమాలు ప్రతిదీ మేమున్నామంటూ చేయాలని ఈ యొక్క వాలంటీర్లను సమాజ సేవ కొరకు ఉపయోగించాలని సదుద్దేశంతో గత నెల రోజులుగా శిక్షణ ఇచ్చి ఈ రోజు సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జనరల్ సెక్రటరీ విక్రం మరియు జిల్లా సూపరిండెంట్ అధికారి సీతారాములు ఆధ్వర్యంలో ఐడి కార్డులు అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల పి ఎల్ వి లు హాజరై ఐడి కార్డులు అందుకున్నారు జిల్లాస్థాయిలో సేవలందించేందుకు అవకాశం కల్పించినందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ప్యారా లీగల్ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపినారు

# పాలకుర్తి నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పాలకుర్తిలోనే నిర్మించాలి



### ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన కోసం సమావేశం

పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణంలో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రెడ్డి ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయడం జరిగింది. ఈ స్కూలుకి 20 నుంచి 25 ఎకరాల భూమి అవసరం. పాలకుర్తి మండల కేంద్రంలో భూమిలేదనే సాకుతో కొడకండ్ల మండలం కేంద్రానికి తరలిస్తున్నారు. ఈ స్కూల్ ని తరలిస్తున్న దృష్ట్యా పాలకుర్తి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలమంతా రాజకీయాలకు, పార్టీ లకు, కుల,మతాలకు అతీతంగా పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి కోరుకుంటూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ పాలకుర్తికి మండల కేంద్రానికి గత రెండు దశాబ్దాలుగా విద్యారంగ సంస్థల ఏర్పాటులో అన్యాయం జరిగిందని అన్నారు. పాలకుర్తికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పాలకుర్తిలోనే నిర్మించాలని భూమి లేదనే సాకుతో కొందరు వ్యక్తులు కొడకండ్ల మండలం గ్రామీణ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాల్ని మానుకోవాలని అన్నారు. పాలకుర్తిలో ప్రభుత్వ విద్యా సంస్థలు లేక వెనుకబడిందని విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. పాలకర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు, పాలకుర్తి లో ప్రభుత్వ భూములు, భవనాలు లేవనే సాకుతో పాలకుర్తి కి మంజూరైన ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల గూడూరు గ్రామానికి తరలించారని అన్నారు. అదేవిదంగా బి.సి గురుకుల పాఠశాల మొండ్రాయికి తరలించారని, మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ కళాశాలను కొన్ని రోజులు పాలకుర్తి ఉన్నత పాఠశాల లో నడిపించి వసతుల లేమి అని సాకుతో తొర్రూరు మండలం నాంచారి మడూరు కు తరలించరని అన్నారు. ఇలా ప్రభుత్వరంగ విద్యాసంస్థలు అన్నీ ఒక్కోకటిగా తరలిస్తున్నారన్నారు .

మన పాలకుర్తి పట్టణం, మండలం ఉమ్మడి జిల్లాలోనే పూర్తి స్థాయిలో అన్ని సదుపాయాలు, రోడ్లు, రవాణా సౌకర్యాలతో అభివృద్ధిలో ఉందని కావునా పాలకుర్తి నియోజకవర్గని కి మంజూరైన ఈ స్కూల్ ని పాలకుర్తిలోనే నిర్మించాలనే నినాదంతో విద్యార్థులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘల నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వర్తక వాణిజ్య వ్యాపార వర్గాలు, కార్మికులు ఐక్యంతో సమిష్టిగా ఏర్పడి ఇట్టి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని మన మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసే విధంగా కలిసికట్టుగా పోరాడి సాధించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆవిరినేని సోమేశ్వరరావు,గుమ్మడి రాజుల సాంబయ్య,గూడూరు లెనిన్, ముచ్చింతల ప్రసాదరావు, సింగారపు దీపక్, చెరుపెల్లి అశోక్,ఎడవల్లి సోము, దుంపల సంపత్, కందుకూరి రాజేంద్ర చారి,గజ్జి సంతోష్ కుమార్, జంపాల రాజు, శీల లింగయ్య, వన్నాల ధనుంజయ,అనపర్తి యాకూబ్,పబ్బా సంతోష్, నంద్యాల ఉమాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం



తరిగొప్పుల జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య గిరిజన మారుమూల తండాలలో విద్యార్థులను చైతన్య పరుస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేమని తరిగొప్పుల మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి అన్నారు మండలంలోని ఎంపీపీఎస్ వెంకట్ తండాలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి వారు హాజరయ్యారు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ల కృషి చేస్తున్న వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల తహసిల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు మాలోత్ సరిత కొయ్యడ శ్రీరాములు గ్రామ కార్యదర్శి భూక్య లింగం తదితరులు పాల్గొన్నారు.

## జనరక్ ఫార్మసీ ప్రారంభం






పాలకుర్తి జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ (జనరిక్ మందుల షాప్) కేంద్రాన్ని జనగామ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లికార్జునరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ కూడా అతి తక్కువ ధరలకే జనరిక్ ఔషధ మెడిసిన్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.జనరిక్ మెడిసిన్ లో భాగంగా బీపీ, రక్తపోటు, థైరాయిడ్ క్యాన్సర్ జ్వరం, చర్మ వ్యాధులకు, గ్యాస్, సమస్యల కి మందులు సౌలభ్యంలో ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్,డి ఐ ఓ డాక్టర్ స్వర్ణ కుమారి,పాలకుర్తి యూపీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిద్ధార్థ్,షాప్ యజమాని బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రాలపై ప్రత్యేక నిఘా

ప్రథమ చికిత్స కేంద్రాలపై ప్రత్యేక నిఘా








### ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

డోర్నకల్ జూన్13: మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ నేతృత్వంలో శుక్రవారం డోర్నకల్ మండలంలోని సర్వర్,మసూద్ లు నిర్వహిస్తున్న ప్రథమచికిత్స కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు,ఆంటీ బయాటికులు,సెలైన్ బాటిల్స్ ఎక్కించే ఐ.వి స్టాండ్ లను మరియు ఇంతకుముందు వాడిన సెలైన్ బాటిల్స్ గుర్తించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ కేంద్రాలపై అనేక ఆరోపణలు రావడం జరిగిందని డోర్నకల్ లో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స వైద్యం చేయు వ్యక్తులు(%=వీూ%) వారి స్థాయికి మించి వైద్యం చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు వస్తున్నాయని వారు అందించే వైద్ం వల్ల అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలవుతున్నారని, మెడికల్ షాప్ నిర్వహిస్తు దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం వుందని రానున్న కాలంలో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు.ప్రథమ చికిత్స నిర్వాహకులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకోకూడదని వారు నిర్వహించు చికిత్సకేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ ఎయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము"అని మాత్రమే ప్రధర్శించవలెనని అన్నారు. క్లినిక్, ఆసుపత్రి,నర్సింగ్ హెూం,మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రధర్శించరాదని వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని వారు స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదని,వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ యెక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని వారు రోగులకు ఇన్ పెషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త,మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని వారు రోగులకు అధిక మోతాదు మందులు వాడడం,రక్త పరీక్షలు చేయడం,అబార్షన్లు చేయుట,కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని వారు రోగులను ప్రలోభపరచి అనవసరమైన వైద్యంకొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ లు అనిల్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఇటీవల నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్ ను 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ఆధ్వర్యంలో వారి నివాసం కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది .రానున్న రోజుల్లో అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ హనుమకొండ వర్కింగ్ ప్రెసిడెంట్ పులిచేరి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్, ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికోవెల శీను, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్ ,ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు పల్లకొండ చందు, సౌరం ప్రభాకర్ , సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, కాశెట్టి కమలాకర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రాచారి, ఖల్నాయక్,తిరుపతి,ఎండి సంధాని,ఎండి యూసుఫ్ , సంగారబోయిన రాజు, ఎండి ఖాజా రేహాన్ ఖాన్ వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓసీలకు ఉత్తమ శాఖలు..! బీసీలకు ఉత్తుత్తి శాఖలా...

### ఇదెక్కడి సామాజిక న్యాయం

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్‌పర్తి, జూన్ 13, మేజర్ న్యూస్ (సూర్య). రాష్ట్ర మంత్రివర్గంలో ఓసీలకు ఉత్తమ శాఖలను కేటాయించి, బీసీలకు ఉత్తిత్తి శాఖలను కేటాయించడం దేనికి నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హనుమకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం పాటిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలకు విలువ లేదా అని అన్నారు. రాష్ట్ర జనాభాలో 16 శాతం ఉన్న అగ్రవర్ణాలకు అత్యంత కీలకమైన బడ్జెట్ ఉన్న 7 మంత్రి పదవులను కేటాయించి, 86 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత లేని బడ్జెట్ లేని 8 మంత్రి పదవులను కేటాయించడం ఇదెక్కడి సామాజిక న్యాయం అంటూ నిలదీశారు. ఓసీ మంత్రులు కోమిటిరెడ్డి వెంకటరెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రెవెన్యూ శాఖశ్రీధర్ బాబుకి ఐటీ, పరిశ్రమల శాఖ జూపల్లి కృష్ణారావు ఎక్సైజ్ శాఖ, టూరిజం, మంత్రి, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ శాఖలు ఎలా అన్ని ప్రాధాన్యత మరియు బడ్జెట్ ఉన్న శాఖలు వారికి కేటాయించి, ఏమి ప్రాధాన్యత మరియు బడ్జెట్ లేని శాఖలు బీసీలకు కేటాయించడం జరిగింది. బీసీ మంత్రులకు బస్సులు, గుడులు, చెట్లు, బర్లు, గోర్లు, చేపలకు సంబందించిన శాఖలు కేటాయించి బీసీలకు కూడా మంత్రులను చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరుగుతుంది. ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలనలో మాత్రం సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. మిగిలి ఉన్న 3 మంత్రి పదవులలో రెండు బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా మంత్రివర్గంలో మార్పులు చేసి ప్రాధాన్యత కలిగిన మంత్రి పదవులను బీసీలకు కేటాయించాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

## నూతన సిఐని కలిసిన డివిజన్ నాయకులు



ఏనుమాముల, జూన్ 13, మేజర్ న్యూ సూర్య,వరంగల్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని ఏనుమాముల పోలీస్ స్టేషన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను శుక్రవారం 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కాంగ్రెస్ నాయకులను సిఐ కోరారు. సిఐని కలిసిన వారిలో ఎన్టీఆర్ నగర్, ఇందిరమ్మ కాలనీ, రెడ్డిపాలెం, ఎస్సార్ నగర్, బాలాజీ నగర్ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజేందర్, గొలుసుల సంతోష్, రామ్ రెడ్డి, మచ్చర్ల స్టాలిన్, కడెం కుమార్ సీనియర్ నాయకులు బండ్ల సురేందర్, పిట్ట నగేష్, పురాణం రవి, మోటం సురేష్, ల్యాగల బిక్షపతి, ఉబిది సారంగం, గంధం సారంగపాణి, అధ్యక్షుడు కస్తూరి భారత్, అఖిల్, పిట్ట సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ ప్రతినిధులకు ఈ-కామర్స్ శిక్షణ కార్యక్రమం





వరంగల్ జూన్ 13, మేజర్ న్యూస్ సూర్యఈ-కామర్స్ పరిజ్ఞానం, నైపుణ్యాలను మీసేవ ప్రతినిధులకు అందించేందుకు ఫ్లిప్‌కార్ట్ మరియు తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వర్క్‌షాప్ నిర్వహించాయి. స్వదేశీ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ప్రభుత్వ ఐటీఈసీ మరియు పరిశ్రమల శాఖలతో కలిసి హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐటీఈ%డ%సీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మీసేవ కమిషనర్ రవికిరణ్ తిరుమల, ఫ్లిప్‌కార్ట్ సీనియర్ మేనేజర్ డా. దీపు థామస్ జాయ్ తదితరులు పాల్గొన్నారు.వెబ్‌పోర్టల్ అయిన మీసేవ ద్వారా ప్రజలకు జి2సి, బి2సి సేవలను అందిస్తూ వస్తోంది. ఇకపై ఈ-కామర్స్ సేవలు కూడా అందించేందుకు ప్రభుత్వం ముందుకొస్తుండగా, దానికి మౌలికంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ శిక్షణలో రాష్ట్రవ్యాప్తంగా 800 మందికి పైగా మీసేవ ప్రతినిధులు, చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఇలు పాల్గొన్నారు. ఉత్పత్తుల జాబితా, కేటలాగింగ్, ఆర్డర్ నిర్వహణ, వినియోగదారులతో అనుసంధానం వంటి అంశాల్లో విస్తృతంగా శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా మీసేవ కమిషనర్ రవికిరణ్ మాట్లాడుతూ, "ఇ-కామర్స్‌ను మీసేవలో భాగంగా చేర్చడం తెలంగాణలోని స్థానిక వ్యాపారులకు విపణిలో స్థానం కల్పించే అవకాశాన్ని అందిస్తుంది," అని పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్ తోడ్పాటుతో డిజిటల్ వ్యాపారానికి కొత్త దారులు తెరుచుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చిన్న స్థాయి వ్యాపారులకు డిజిటల్ వాణిజ్యంలో ముందడుగు వేయించే అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ వలి ఎన్నిక.

ఆత్మకూరు జూన్ 13, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా యూనియన్ లో కార్యవర్గ సభ్యులుగా ఆత్మకూరు మండలానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ సయ్యద్ వలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలో జిల్లా యూనియన్ లో కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ వలి ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.



## ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలి-రూరల్ సీఐ పి.సర్వయ్య





### ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలి

### -రూరల్ సీఐ పి.సర్వయ్య

### -రెడ్యాల గ్రామంలో కళాజాత కార్యక్రమం

మహబూబాబాద్ రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య)ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలని మహబూబాబాద్ రూరల్ సిఐ పి.సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు కళాబృందం వారిచే మహబూబాబాద్ రూరల్ మండలంలోని రెడ్యాల గ్రామంలో కళాజాత ప్రోగ్రాం రూరల్ ఎస్సై దీపిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు మూఢనమ్మకాల నిర్మూలనపై, మహిళలపై భద్రతల మీద, ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్స్ మీద అవగాహన కల్పించారు. రూరల్ ఎస్సై దీపిక, సూరయ్య,ఏఎస్సై రమేష్,పీసీ లు వెంకన్న, సురేష్, కళాబృందం సిబ్బంది పృథ్వీ, సతీష్,తిరుపతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజెఫ్ లక్ష్యం









## హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర నేతలు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్

### మహాసభలో పలు తీర్మానాల ఆమోదం

హనుమకొండ , జూన్ 13, మేజర్ న్యూస్ సూర్య, జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఫ్) లక్ష్యమని జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజెఎఫ్ తృతీయ జిల్లా మహాసభ టీ.వీ రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం టీడబ్ల్యూజెఎఫ్ పోరాటాలు చేస్తున్నదని అన్నారు. భవిష్యత్తులోనూ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడమే కాకుండా జర్నలిస్టు పక్షాన ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

**జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యం**

**రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**

జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం సాధ్యమని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులకు టిడబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పట్టణ స్థాయి జర్నలిస్టులతో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. నివేశన స్థలాల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.

**సంతాప తీర్మానం**

మహాసభలో సంతాప తీ్మానాన్ని దామెర రాజేందర్ ప్రవేశపెట్టారు. ఇటీవల మృతి చెందిన ఐఎఫ్ డబ్ల్యుజే నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విక్రమ్ రావుతో పాటు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి బాల్నే తిలక్ బాబు, జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు నాయకపు సుభాష్ (ఆంధ్రజ్యోతి), శంకర్ (ప్రజాపక్షం)లతో పాటు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన జర్నలిస్టులకు, గురువారం దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసిన విమాన ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికులకు, మెడికల్ విద్యార్థులకు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా మహాసభ సంతాపం ప్రకటిస్తుందనే నిర్మాణాన్ని ప్రవేశపెట్టారు. మహాసభలో ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

**పలు తిర్మాణాలు ఆమోదించిన మహాసభ**

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ రూ. 20 వేల పెన్షన్ ఇవ్వాలని, నివేశన స్థలాల, శిక్షణా తరగతులు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ తదిత అంశాలపై మహాసభ నిర్మాణాలను ఆమోదించింది.

**ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక**

టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు టీ.వీ.రాజు,

ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మండ రాజేష్, ఈర్ల తిలక్ లను మహాసభ ఎన్నుకుంది. కార్యవర్గ సభ్యులుగా కొండ్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మరుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం.ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజులను ఏకగ్రీవంగా నియమించారు. దీంతోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్ లను ఆమోదించారు. హనుమకొండ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు

హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు. మహాసభలో టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి



## తహసీల్దార్ కి మెమోరాండం అందజేసిన (ఏఐకేఎంఎస్ )నాయకులు

కొత్తగూడ జూన్ 13 (మేజర్ న్యూస్ (సూర్య)నకిలీ విత్తనాలు అరికట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యాదగిరి యుగేందర్,అన్నారు. శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కే. రాజుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్బంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యాదగిరి యుగంధర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున బహిరంగ మార్కెట్లలోకి నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు వస్తున్నాయి వీటిని అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు బహిరంగ మార్కెట్లలో రైతులకు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని ఎస్సీ ఎస్టీ రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని మిగతా రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేయాలని బ్లాక్ మార్కెట్లను నివారించాలని రైతాంగానికి ఉండబడిన బ్యాంకులలో అప్పులన్నింటిని ఒకేదాపాలో రుణమాఫీ చేయాలని కొత్త రుణాలను సకాలంలో బ్యాంకులవారు ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కొత్త రుణాలను ఇవ్వాలని వ్యవసాయ అధికారులు మట్టి పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పంట మార్పిడి గురించి వాతావరణ మార్పుల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోడురైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు, రైతుభీమా, ప్రధానమంత్రి ఫసల్ భీమా, అన్ని రకాల పంటలకు ఎం. ఎస్. స్వామినాథన్ కమీషన్ సిఫారసు మేరకు సి 2 ధరల కల్పించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పటిష్ఠంగా నిర్మాణాలు చేపట్టాలని, 60 సంవత్సరాలు దాటిన రైతులందరికీ నెలకు రూ. 25,000/-లు పెన్షన్ ఇవ్వాలని కొత్తగూడ మండల కార్యవర్గం తరపున తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇఫ్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి సురేందర్,పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్,(ఏ ఐ కె ఎం ఎస్ )మండల నాయకులు మద్దెల వెంకటేష్, పిఓడబ్ల్యూ మండల నాయకులు గట్టి లలిత, మద్దెల విజయ తదితరులు పాల్గొన్నారు..

## వైద్యురాలు సమయపాలన పాటించడం లేదు

- వారానికి రెండు రోజులు మాత్రమే వస్తున్నారు
- ఆశా వర్కర్లే వైద్యులు
- సీజనల్ వ్యాధులు ప్రభ లుతున్నాయని

ప్రజల ఆందోళన



పెద్దవంగర, జూన్ 13, (సూర్య న్యూస్) పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం పల్లె దవాఖానలు ఏర్పాటు చేసింది. వైద్యులు సమయపాలన పాటించకుండా వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే వస్తున్నారు. వచ్చిన రోజు కూడా ఒక గంట సేపు పల్లె దవాఖానలో ఉండి సొంత పనుల నిమిత్తం బయటకు వెళు న్నారు. పెద్దవంగర మండలంలోని అవుతాపురం పల్లె దవఖానలో వైద్యురాలు సరితారాణి అందుబాటులో ఉండకుండా సొంత పనులు చేసుకుంటుంది. గ్రామస్తులు పల్లె దావకానకు వస్తే ఆశా వర్కర్లు మాత్రమే మందులు ఇస్తున్నారు. వారికి తెలిసి తెలియని వైద్యం చేసి ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. ఈ టైంలో వైద్యులు దావఖానలో అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వైద్యాధికారులు వైద్యురాలు సరితా రాణిపై చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో ప్లాట్ల జాగలు కోల్పోతున్న బాధితులకు గజానికి 20వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి

### నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ టౌన్ జూన్ 13(సూర్య):- జాతీయ రహదారి జనగామ నుండి దుద్దెల వరకు నిర్మిస్తున్న 365 బి నిర్మాణంలో ప్లాట్ల జాగలు కోల్పోతున్న బాధిత ప్లాటు యజమానులకు గజానికొక్కంటికీ 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి నిర్వాసితులను ఆదుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల పేరుతో జాతీయ రహదారుల నిర్మాణం చేపడుతున్న సందర్భంగా రహదారి పైన భవిష్యత్తులో ప్రయాణించే ప్రజలు సుఖప్రదమైన క్షేమమైన రాకపోకలు సాగిస్తారు కావచ్చు కానీ వాటి నిర్మాణం కోసం త్యాగం చేసి జాగను కోల్పోతున్న బాధితుల విషయంలో ప్రభుత్వాలు అధికారులు మానవీయకోణంలో ఆలోచించాలని అన్నారు. జనగామ పట్టణంలో చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలోపట 10 వేల నుంచి 15 వేల పైననే ప్రయివేటు ధర పలుకుతుంది అన్నారు. ఘట్కేసర్ నుండి వరంగల్ వరకు ఉన్న జాతీయ రహదారి 163బి రోడ్డుకు 2017 -2018 సంవత్సరంలో జనగామ జిల్లా పరిధిలోని రఘునాథ్ పల్లి కోమల్ల గ్రామాల వ్యవసాయ భూములు ప్లాట్లు కోల్పోయిన వారికి 14 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు ఇచ్చిన సందర్భం ఉంది. జనగామ జిల్లాలోని మొదటి మున్సిపాలిటీ







కాబట్టి ఇక్కడ ఫ్లాట్లు కోల్పోతున్న బాధిత యజమానులకు న్యాయంగా గజానికి ఒక్కంటికి 20 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు... ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ హెచ్ బాధిత ప్లాట్ ఓనర్ల కమిటీ అధ్యక్షులు బూడిది గోపి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ కోశాధికారి గూడెల్లి కృష్ణారెడ్డి గౌరవ సలహాదారు కర్రె కృష్ణ బాధిత ప్లాట్ ఓనర్లు నల్ల యాదగిరి గంగుల భూపాల్ రెడ్డి గుండు రాజశేఖర్ వేలంగిని పి అండాలు జ్యోతి చక్రపాణి చిదంబరం. అనసూర్య ధరావత్ సుధాకర్ తాటి లక్ష్మి ఏనుగుల వీరయ్య దూస రాజు వై స్వరూప మెతుకు చంద్రారెడ్డి బి రమేష్ బి శ్రీలత పి సుధాకర్ సంతోష్ కుమార్ శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ కొంతం కవిత తదితరులు పాల్గొన్నారు.